---

ఏమంటావ్ ఏమంటావ్ ఓయి బావా ఈ మాటకేమంటావు ఓయి బావ

నువు నామాటకేమంటావు ఓయి బావ ॥ ఏమంటావ్ ॥

పదహారేళ్ళ పడుచు చిన్నది బంగరు చాయతో కులుకుతున్నది

నీపై నేకన్నేశానంటే ॥2॥ నీవే నాకు కావాలంటే ॥ ఏమంటావ్ ॥

ఔనంటా ఔనంటా నోసి పిల్లా నీమాటకౌనంటా నోసి పిల్లా నువ్వు ఏమన్నా సైఅంటా నోసి పిల్లా

అందము చిందే సుందరి అయితే అన్ని విదాల నచ్చినదైతే

వయసు కల్ల మగవాడిని కానా వయ్యారిబొమ్మను వదలి పెడుదునా

ఔనంటా ఔనంటా నోసి పిల్లా నీమాటకౌనంటా నోసి పిల్లా నువ్వు ఏమన్నా సైఅంటా నోసి పిల్లా

బస్తీలోన పెరిగిన పిల్ల ఫ్యాసనులెన్నో నేర్చిన పిల్ల

తళుకు బెలుకులతో తమాషలు చేసి బావా నిన్నే వలచానంటే ॥ ఏమంటావ్ ॥

పై వేషాలకు సమిషి పోదునా పట్టి సోకులకు మురిసిపోదునా

మంచి మనసు గల మగువే అయితే తాలిగట్టుటకు తయారుకానా

ఔనంటా ఔనంటా నోసి పిల్లా నీమాటకౌనంటా నోసి పిల్లా నువ్వు ఏమన్నా సైఅంటా నోసి పిల్లా

ఏమంటావ్ ఏమంటావ్ ఓయి బావా ఈ మాటకేమంటావు ఓయి బావ

నువు నామాటకేమంటావు ఓయి బావ

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy